ఆమె నిప్పుడైనఁ బిలిపింపుదునా ?

సఖి—పిలుపుము !

ఆమెను దీసికొనివచ్చుటకై దాసి వెడలిపోయెను. అప్పుడు నరపతి పత్నిచుబుకమును బట్టుకొని 'చెలీ! ఇప్పుడేదో జరుగనైయున్నది. నామనసు దిగులుపడుచున్నది. నేనికఁ సహింపఁజాలను' అనియెను.

పత్ని—సఖా! ఇంకను మనసు కుదురుపఱచుకొనుము! అతిథుల యెదుటఁగూడ నిట్లుండుట బాగుగనుండునా? పినతల్లిగారు నీకొఱకు పూర్తిసంపత్తియుండలేదు—సీతతో ననేకపర్యాయములు కలహించియున్నది—అందువలననే నీమనసు పరిపరివిధములఁ బరితపించుచున్నది—నెమ్మదిపడుము! ఆశ్చర్యపడవలసినపని లేదు. ఊరకుండుము! అదిగో! ఆబాలిక వచ్చుచున్నది.

అతికష్టముతో నరపతి కన్నీటి నాఁపుకొని చేలాంచలమునచే గన్నులఁ దుడుచుకొనియెను. అంతలో నతఁడు గుమ్మమువైపు నాలకించి యావంకఁ జూచెను. దానితోఁగూడ నొకబాలిక ప్రవేశించెను. ఆమె రూప మపూర్వమైనది; వేష మపరూపమైనది—ఆజానులంబితమగు నామె వెన్నెల విడివడియుండెను. ఆమె గైరికవసనధారిణియై యుండెను. గళమున రుద్రాక్షమాలయుఁ గపోలములఁ గుంకుమరేఖ వామహస్తమునఁ గమండలువును, దక్షిణహస్తమునఁ ద్రిశూలంబు నామె ధరించి యుండెను. కైలాసవాసిని యగుసర్వమంగళాదేవి స్వ సమును విడిచి భూలోకమున నవతరించినట్లామె యగపడుచుండె. ఆకస్మికముగ నామెం జూచి నరపతి కాశ్చర్యపోయెను—ఆమెకన్నులఁ జలించుటలేదు—ఆమె సర్వాంగకములు నవసన్నములై పోయెను. ఆమెయుచాప్లనిశ్వాసము లొందిపోయెను. ఆమె విస్ఫారిత యామల

విజయరాయలా మాటలను వినిపించుకొనకయే 'మురళీ! హ
స్తములను నరికివేయుము! చేతులను స్వచ్ఛముగఁ గడిగికొనుము! నేను
నిన్నుఁ బ్రతిమాలుకొన్నాను' అనియెను.

ముర—నేనట్లు చేయఁజాలను—భయమైనచోఁ గన్నుల మూ
సికొనుము!

విజ—మూసికొనలేదు నాకు మతిపోవుచున్నది.

ముర—మీమహారాజ్యమునకు సాహసము కలదని నేనెఱుంగుదు
ను—ఏమంచి చేసితి? నేనిప్పుడే చేతులఁ గడిగికొనియెదను. అప్పుడైన
ను మీరు బాగుగఁ జూడఁగలరుగద! భయము లేదుగద!

విజ—మురళీ! బాగుగఁ బరిశీలింపుము! నాచేతులయందు
రక్తచిహ్నములు ఏమియు లేవుగదా?

ముర—ఏవియు లేవు.

విజ—ఇదిగో! ఇంకను స్పష్టముగ నగపడుచునే యున్నవి. ఎం
తసేపో కడిగితిని. వదలలేదు. బాగుగ దీపము వెచ్చి చూడుము!

ముర—చాలుఁజాలు! నాకుఁ గోపము వచ్చుచున్నది. పోయి
శయనింపుఁడు! నిద్ర వచ్చినయుఁ జక్కఁబడుదురు.

ఇట్లు చెప్పి మురళి చేతులఁ గడుగుకొనఁబోయెను. చేతులను
బాగుగఁ గడుగుకొని క్రొత్తవస్త్రములను ధరియించెను; పిమ్మట రక్తరం
జితంబు లగు వస్త్రములను గాల్చివైచెను. ... కముగ నాయింటిలో
నగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లుటం జూచి విజయరాయలు ... గుభాలున
లేచి నిలువఁబడియెను. ... "మురళీ! ... —
మీ ధైర్యము—చీమ చిటుకుమన్నను ... దిగ్గున లేచి పో..
ట్లగపడుచున్నది! మీరు యుద్ధముల నెట్లు చేసితిరి?" అనియెను.

విజయరాయ లేమియును మాటాడలేదు. అప్పుడు మురళి యూ

తనిపార్శ్వమునందు వచ్చి కూరుచుండెను. విజయరాయ లింకను భయముచేఁ బొలఁగుచుండుటం గాంచి ముని కోపముచే ముకుపుటముల దరుచుండ ‘మూఢుఁడ! మూర్ఖుఁడనునగవలెను—’ అని యతిగంభీరభావముతో ‘మిమ్ముఁ జూడఁగా నిజాను మతిపోయినట్లు బోధ యగుచున్నది—మీయమూలమున నాకుఁగూడ మతిపోవుచున్నది. ఇన్నాళ్ళు గడచిపోయినది. ఇఁక మీరు మహారాజులగుట యెప్పుడు?’ అనియెను.

విజయరాయలు మాటాడలేదు. మాటాడుటకు కాతనికి శక్తి కూడ లేకుండఁ బోయెను. అప్పుడు ముని ‘మహారాజు యిప్పుడు లేఁడు. యువరాజు కడుఁబయుతుఁ జెడిపోయినాఁడు. అంతటి భీరుఁడు నిశ్చయముగ నీరాత్రియే యీనగరమునుగూడ విడిచిపోయియుండును. ఇఁక నావిషయమున మీరు నిశ్చింతులై యుండవచ్చును. నేనాప్రాణము నాతని పద్మాంకముపై నుంచివచ్చితిని. అతనియింటను బాల్యంబుననుగూడ శిక్షను జన్మించవచ్చితిని. అనేక మహారాజును బంటి పలాయితుఁడై పోయె నని తెల్లవారుచుండఁగనే పరికరింపవలయును. అందఱు నట్లే విశ్వసింతురు. అందువలన [illegible] నిరాతంకముగా మీరు మహారాజు లగుదురు—నాథా! అప్పుడు నేను మహారాజ్ఞి నగుదును’ అనియెను.

వి.—ముని! నీవాప్రాణమును నామరాయల శయ్యనుండి నుంచి వచ్చితి నని చెప్పితివే! ఆకత్తి యిదిగో!—

ముని కోపముతో ‘కత్తి యెక్కడ? మీరు కాపురుషుని కంటె పతనము లైపోవుచున్నారేమి? మీచేష్టలం జూచిన నాకును సిగ్గగుచున్నది.’ అనియెను.

విజ—కత్తి కాదా? నా పిచ్చికెట్టుఁ గత్తి లేదా? ముని! నాచే

జయజయధ్వనులతో సభముగిసెను. రాజభటులు విద్యాధరు [illegible] బంధించి తీసికొనిపోయిరి. అప్పు డున్మాదిని యగు శ్యామల జన [illegible] వచ్చి సభా [illegible] కరతాళములు వైచుచు ‘నేను—పిసుంబ్రోలు [illegible] మహారాజ్ఞమణిని—నే [illegible] న్నెఱుంగరా యేమి? ఎఱుఁగరా? నన్ను మఱచిపోయితి రేమి? [illegible] పోయితి రేమి?’ అనియెను.

అకస్మాత్తుగ [illegible] భయపరికంపితుఁడై గద్గదస్వరముతో ‘[illegible]! ఈ [illegible] బట్టి బంధింపుఁడు’ అనియెను.

అప్పుడు శ్యామల వికటహాసము చేయుచు ‘వలదు—వలదు—వలదు—[illegible]!—క్రూరరాక్షసుఁడా!’ అని కేకలు వైచు [illegible] గుండె గుభిల్లు [illegible]

## మూఁడవప్రకరణము.

మూఁడుమాసములు గడచిపోయెను. రామరాయల సమాచారమేమియుఁ దెలియుటలేదు. విద్యాధరుఁ డాతని కెట్టివార్తను బంపఁజాలకపోయెను. విజయరాయలు సింహాసనము నధిష్ఠించిన దినముననే విద్యాధరుఁడు కారాగారమునం దుంపఁబడియెను. సర్వదా రాజభటుల కావలియం దుండవలసివచ్చుటచే నాతనికిఁ దప్పించుకొనిపోవుట కవకాశము కలుగుట లేదు—అట్టియాశయును లేదు. అందుచే రామరాయలకును విద్యాధరునకును బరస్పరము సమాచారములఁ దెలిసికొనుట

లు కారాగారములం దుంపఁబడియున్నారు. ఒకసారి దయచేసి చూడ వలయును. మీరుచూచినయెడ తెలిసికొనవలసియుండెను." అనియెను. అప్పుడా రాజు కారాగారములోనికిఁ బోయెను. అప్పుడు చాలమంది సన్న్యాసులు బంధింపఁబడియుండిరి. మహారాజు వారినందఱను పరీక్షించెను. అందొక్కనిపై నాతని దృష్టి పడియెను. అప్పుడు విజయరాయ లాతని గుఱుతుపట్టి చెంతనున్న యుద్యోగిం జూచి ‘‘ ఈసన్న్యాసింతక్కఁ దక్కినయందఱను వదలివేయుము! నేనెవ్వరికొఱకు నిరీక్షించుచుంటినో యాతఁడు దొరకినాఁడు. ఇఁక సన్న్యాసులను బట్టుకొననక్కఱలేదు" అనియెను. కొలఁదిసేపటిలోఁ దక్కిన సన్న్యాసుల కందఱకును విడుదల కాఁబడియెను. అందఱును దమతమనివాసములకు వెడలిపోయిరి.

మహారాజుచే నిరూపింపఁబడిన సన్న్యాసికూడ వారితోఁగలసి వెడలిపోఁజూచెను. కాని యొక పరిచారకు డాతనినడ్డగించి ‘‘అయ్యా! నీవు పోవలదు—ఆఁగుము" అనియెను.

సన్న్యాసి—ఏమి? ఎందుచేత?

పరి—విచారించుమని మహారాజు సెలవైనది.

సన్న్యా—నేను బోగముదాసను గానే!

పరి—బాగుగ మాటలాడుము! కానిచో బ్రాహ్మణుఁడవని యూరకుండను.

సన్న్యా—అవును—అట్లయినచో నూరకుండెదను.

తక్కినసన్న్యాసు [illegible] తరువాత విజయరాయ [illegible] వల నాతనికు పరీక్షించియుండెను! [illegible] మ్యముగ మాటాడవలయును" అనియెను. అందఱు నటనుండి వెడలిపోయిరి. అప్పుడు విజ

సన్న్యా—నీవు సరళను ప్రేమించుచుంటివి—రామరాయలను గూడఁ బ్రేమించుచుంటివి. ఆయిరువురు నిప్పుడు కష్టములలో మునిఁగియున్నారు. నీవించుక ప్రయత్నించిచో వారికష్టము లన్నియును వదలిపోఁగలవు—నీవింతమాత్రము చేయఁజాలదా ?

బాలిక మఱియేమియు మాటాడ లేదు. అప్పుడు సన్న్యాసి మరల ' నీవు నిడుఁబ్రోలుమహారాజ్ఞివి కావలదు—యుద్ధానంతరమున నిఁక రామరాయలను జూడవలదు. నిత్యానుష్ఠానం బగు నేగిరిగహ్వరము నకై నను బోయి యోగాభ్యాసము చేసికొనుచుండుము!' అనియెను.

అప్పటికిని బాలిక మాటాడలేదు. సన్న్యాసి మరలఁ దీవ్రము గ ' సరే! ఇప్పు డేమిచేయుటకు నిశ్చయించుకొంటివి?' అనియెను.

బాలి—మీరు నాకెప్పు డేమి చెప్పినను జేయుచునే యుంటిని. పిచ్చిదాననై నిడుఁబ్రోలు పోయితిని—పిచ్చిదాననై విజయరాయని భయపెట్టి వచ్చితిని—ఎంతటి దుస్సహాముగ నున్నను రామరాయలతోఁగలసి మెలంగుచుంటిని—తండ్రీ! ఇఁక నేను సహింపఁజాలను. నేనందఱి స్త్రీలవంటిదానను గాను—నాకంతటి మనోదార్ఢ్యము లేదు. ఈహృదయతాపముచే నాలో నేనే మండిపోయెదను గాని యితరుల మనోధనము నపహరింపఁజాలను—మీరు స్త్రీహృదయము నెఱుంగఁజాలరు. మీకెట్లు తెలియును? స్త్రీనైనచోఁ దెలిసికొనఁగలుగుదురు?—స్త్రీనై మనసునిండ నెవ్వరినైన [illegible]ంచినచో మీకప్పుడు తెలియును. ఇతర స్త్రీలవంటిదాన [illegible] వల నేను భాగ్యము వదలుకొనియుండను—[illegible] యుంటును. ఇంత ప్రయత్నముచేసి—ఇంతయాయాసపడి—నాకు మీరింతటి విద్య నెందులకు నేర్పితిరి ?

అని యాబాలిక యేడ్చుచు నంతలోనే కన్నీటిని దుడుచుకొని

